# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి







**పెద్ద కొడప్గల్ ఎస్సై అరుణ్ కుమార్**

**జుక్కల్, ఆర్ సి ప్రతినిధి – సయ్యద్ అతిక్ (శుభోదయం న్యూస్):**

కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్ఐ అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం పెద్ద కొడప్గల్ లో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆటోడ్రైవర్లు ఎల్లప్పుడూ తమ వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువపత్రాలు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి చెల్లుబాటు అయ్యే పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోకుండా, సౌండ్ బాక్సులు పెట్టకుండా ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని, పెద్ద కొడప్గల్ ఎస్సై అరుణ్ కుమార్ ఆటోడ్రైవర్ లకు సూచించారు. పెద్ద కొడప్గల్ ఎస్ ఐ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలను పాటించడం, రహదారి భద్రత మరియు ప్రజల రక్షణకు ఆటోడ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదు, మద్యం లేదా మత్తు పదార్థాలు వాడి వాహనం నడపరాదు, అలాగే యూనిఫామ్ తప్పనిసరి అని పోలీస్ తనిఖీల సమయంలో సహకరించడం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. అంతేకాక, సందేహాస్పద వ్యక్తులు లేదా నేర సంబంధిత సమాచారం ఉంటే వెంటనే 100 నంబర్ కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం ద్వారా రహదారి ప్రమాదాలు తగ్గే దిశగా పోలీస్–ఆటోడ్రైవర్ల మధ్య సమన్వయం మెరుగుపడేందుకు ఉద్దేశించబడుతున్న దని,ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు పెద్ద కొడప్గల్ పోలీసు శాఖ తరఫున ఆటోడ్రైవర్లను ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించి, సురక్షితమైన, శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది ఆటో యూనియన్ సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు

**హైదరాబాద్, (శుభోదయం న్యూస్):**




ఆంగ్ల భాషా బోధన, శిక్షణ మరియు అభ్యాసం కోసం మీడియా మీద అంతర్జాతీయ సదస్సు ఈ రోజు ముగిసినది ఈ సదస్సు కు ఇంగ్లీష్ టీచర్స్ ఫోరం భారత్, చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ప్రముఖ భారతీయ తత్వవేత్త మరియు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రొఫెసర్ ప్రొ. సయ్యద్ అబ్దుల్ సయీద్ గారు హాజరయ్యారు.గౌరవ అతిథులుగా ఇంగ్లీష్ టీచర్స్ ఫోరం అధ్యక్షుడు ప్రొ. వెంకట్ రెడ్డి, ప్రొ. సువర్ణ లక్ష్మి, ప్రొ. కోన వెంకట్, ప్రొ. రామ ముని రెడ్డి మరియు ఇంగ్లీష్ టీచర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి డా. అనురాధ గారు పాల్గొన్నారు. సభను ఉద్దేశించి ప్రొ. సయ్యద్ అబ్దుల్ సయీద్ గారు మాట్లాడుతూ,"ఇంటర్నెట్ విద్యా ప్రపంచాన్ని పూర్తిగా మార్చివేసింది. విద్యార్థులకు అపారమైన జ్ఞానం ఇప్పుడు తక్షణమే అందుబాటులో ఉంది. ఉపాధ్యాయుల సంప్రదాయ నోట్లు పాతబడిపోయాయి, పుస్తకాలు ఇప్పుడు చవకగా లభిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయులు కొత్త తరం జెన్ – జీ విద్యార్థులతో అనుసంధానం కలిగించేందుకు తమ బోధనా పద్ధతులను మార్చుకుని ప్రతిభను ప్రదర్శించాలి" అని అన్నారు.అలాగే ఆయన తెలిపారు "ఇప్పుడు ఉపాధ్యాయులు జ్ఞానం పంచేవారిగా మాత్రమే కాకుండా విద్యా ప్రజాస్వామ్యానికి ప్రతినిధులుగా మారాలి. జ్ఞానంపై ఏకపక్ష హక్కు ఇక లేదుబీ విద్యలో ప్రజాస్వామ్యం, వికేంద్రీకరణ అనే విలువలను గర్వం లేకుండా, వివక్ష లేకుండా స్వీకరించాలి" అని సూచించారు. సదస్సు ముగింపు ప్రసంగంలో, ఇంగ్లీష్ బోధన, శిక్షణ మరియు అభ్యాసంలో సామూహిక మాధ్యమాలు మరియు ఆధునిక సాంకేతికతల సమన్వయం ద్వారా బోధనను మరింత సమర్థవంతంగా మార్చుకోవడం ఎంత ముఖ్యమో హైలైట్ చేయబడింది.ఇంగ్లీష్ టీచర్స్ ఫోరం తరఫున ప్రొ. సువర్ణ లక్ష్మి గారు సదస్సు నివేదికను సమర్పిస్తూ, "ఈ అద్భుతమైన అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యాన్ని ఇవ్వడానికి చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ముందుకు రావడం ఎంతో సంతోషకరం. ఆస్ట్రేలియా, యునైటెడ్ స్టేట్స్ వంటి దేశాల నుండి ముఖ్య అతిథుల ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు ఎంతో జ్ఞానవంతంగా జరిగాయి. పత్రాల సమర్పణలు ప్రపంచంలోని అనేక దేశాలు మరియు భారతదేశంలోని పలు రాష్ట్రాల నుండి విభిన్న అంశాలు, శైలులు మరియు రంగాలను ప్రతిబింబించాయి" అని పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసినందకు కళాశాల మేనేజ్ మెంట్ మరియు ప్రిన్సిపాల్ కు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# సేంద్రీయ పద్ధతులతో వ్యవసాయం రైతు చేతుల్లో సుస్థిర భవిష్యత్తు వంగ రాజేశ్వర్ రెడ్డి





**సిద్దిపేట జిల్లా, ప్రతినిధి(శుభోదయం న్యూస్):**

సిద్దిపేట జిల్లా రూరల్ మండలం తోర్నాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం మరియు వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల లో రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమంలో అతిథులుగా కలెక్టర్ కె హైమవతి , సిరిసిల్ల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ బి సునీత దేవి ,వంగ రాజేశ్వర్ రెడ్డి ,సైంటిస్ట్ సంతోష్ కుమార్,పల్లవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతు బలమే దేశ బలం ఆర్గానిక్ వ్యవసాయం తోనే మన భవిష్యత్తు రైతు అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాది. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నీటి సంరక్షణ, మరియు సాంకేతికత వినియోగం ద్వారానే రైతు ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. రైతు శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి అలాగే క్రిమిసంహారక మందులు వాడకుంట ఆర్గానిక్ పద్ధతిలో చేసే వ్యవసాయం తో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది గత నాలుగు సంవత్సరాలుగా మేము భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తిగా సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నాం. అధికంగా పురుగుమందులు వాడటం వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆర్గానిక్ వ్యవసాయం అత్యంత అవసరం అని తెలిపారు. ధాన్యం, కూరగాయలు, ఫలాల్లో క్రిమిసంహారక అవశేషాలు తగ్గుతాయి తద్వారా ఆరోగ్యం బాగుంటుంది రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది వ్యవసాయం లాభదాయకమవుతుంది. రసాయన క్రిమిసంహారక వినియోగం ద్వారా పర్యావరణం రైతు ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటున్న నేపథ్యంలో ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ఆర్గానిక్ వ్యవసాయం ఉపయోగపడుతుంది అని తెలిపారు. అలాగే సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి తనవంతుగా పూర్తిగా సహాయసహకారాలు ఉంటాయి అని అలాగే 4 నెలలు విద్యార్థినిలు గ్రామాల్లో ఉండి వ్యవసాయ మెళుకువలు, ఆర్గానిక్ వ్యవసాయ తో వచ్చే ఆరోగ్యం విషయం అలాగే రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని తెలియజేశారు వారికి కళాశాల ప్రొఫెసర్లు, సైంటిస్టులు యువత వ్యవసాయ రంగంలో ముందు ఉండాలని ప్రోత్సాహాన్ని అందిస్తున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ రైతులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఉచిత కంటి పరీక్షలు.

**బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):**




బీర్కూర్ మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ప్రతి మంగళవారం లో భాగంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలే రమేష్ పేర్కొన్నారు. 22 మంది పేషంట్స్ కి పరీక్ష చేయగా 3 మందికి మెరుగైన పరీక్షలకోసం మరియు సర్జరీ కోసం బోధన్ లయన్స్ ఆసుపత్రి కి పంపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలే రమేష్, కొట్టూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన నాయకులు

**జుక్కల్, ఆర్ సి ప్రతినిధి – సయ్యద్ అతిక్(శుభోదయం న్యూస్):**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం రాజుల గ్రామంలో మంగళవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాలతో గ్రామపంచాయతీ కార్యదర్శి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని, జుక్కల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుదీర్ కాంగ్రెస్ నాయకులు అజయ్ పటేల్, సతీష్ పటేల్, బింరావ్, గంగారాం శిందే, వినోద్, లింగురామ్, బస్వారాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడు కాంగ్రెస్ లో చేరిక

**జుక్కల్, ఆర్ సి ప్రతినిధి –సయ్యద్ అతిక్(శుభోదయం న్యూస్):**



కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలం విఠల్ వాడి గ్రామానికి చెందిన బిజెపి మోర్చా గ్రామ అధ్యక్షుడు కొండిగిరే మారుతి సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై పార్టీలో చేరానని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిప్ప మోహన్ మల్లప్ప పటేల్,మొగలాగౌడ్, సంతోష్ దేశాయ్,బస్వరాజ్ దేశాయ్,శంకర్ పటేల్,విజయ్, రవీందర్ దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో సమస్యలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు వినతిపత్రం ఇచ్చిన ఆటో జేఏసీ రాష్ట్ర కమిటీ

**గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):**



తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నటువంటి రైల్వే స్టేషన్లలో ఆటోలకు ఉచితంగా పార్కింగ్ స్థలాలు కేటాయించాలని వినతిపత్రం. 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల మేరకు ఆటో సంక్షేమ బోర్డు, సంవత్సరానికి కాకుండా నెలనెలకు 12,000 రు., ఆతహత్య చేసుకున్న ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా, 8000 ఉన్న ఇన్సూరెన్స్ ను వెయ్యి రూపాయలకు తగ్గించాలని, ఆటో బీమా ఏర్పాటు చేసి చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా వచ్చే విధంగా సదుపయాలు కల్పిచాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ రైల్వే స్టేషన్ లో పార్కింగ్ స్థలాలు మరియు సంక్షేమ బోర్డు వచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆటోజేఎసి రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, గాజుల ముఖేష్ గౌడ్ చైర్మన్, నీలారపు రవి రాష్ట్ర నాయకులు, జిల్లా కోశాధికారి లంకెల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం, తాండూరు మండల అధ్యక్షుడు మొహమ్మద్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి, సామరస్యం, నైతిక విలువలతో కూడిన ఉత్తమ సమాజం నిర్మించాలి






**జమాత్ ఇ ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు - మహమ్మద్ అజారుద్దీన్**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

గోదావరిఖనిలోని లక్ష్మీ నగర్ లో గల జామియా మసీదులో జరిగిన ఉదయమ్ సదస్సు / మధ్యనం ప్రెస్ మీట్ /రాత్ రి పబ్లిక్ మీట్ – కు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ అజారుద్దీన్ పాల్గొని ప్రసంగించారు – వారు మాట్లాడుతు..తెలంగాణలో సామాజిక సంక్షేమం, విద్య మరియు సమాజ అభ్యున్నతికి జమాతే ఇస్లామీ హింద్ నిబద్ధతను నొక్కి చెప్పడం. ఇస్లామిక్ సూత్ రాల ద్వారా శాంతి, మత సామరస్యం మరియు మానవ హక్కులను ప్రోత్సహించడానికి జరుగుతున్న ప్రయత్నాలను హైలైట్ చేయడం. సంస్థ యొక్క పనిని మార్గనిర్దేశం చేసే సమగ్ర జీవన విధానంగా ఇస్లామిక్ విలువల ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం, తెలంగాణలోని సామాజిక సవాళ్లను మరియు సామాజిక దురాచారాలను పరిష్కరించడానికి అన్ని వర్గాల మధ్య ఐక్యత మరియు నిర్మాణాత్మక సంభాషణకు పిలుపునిస్తోంది. విద్య మరియు వృత్తి శిక్షణ కార్యక్రమాల ద్వారా అణగారిన వర్గాలకు సహాయం చేయడంపై జమాత్ దృష్టిని పునరుద్ఘాటించడం. కార్యకర్తల సమావేశం లో సయ్యద్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్,రాష్ట్ర కార్యదర్శి, మౌలానా మహమూద్ అహ్మద్ ఖాన్ ఉమ్ రి, సయ్యద్. అలీముద్దీన్ ఇర్షాద్–డైరెక్టర్ – ముసైబ్ బిన్ ఉమర్ ప్రాజెక్ట్ – అబ్దుల్ హై జాజవిద్ – పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గోదావరిఖని అధ్యక్షుడు – సయ్యద్ జావిద్ అక్మల్ హుస్సేనీ – ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ – వైస్ ప్రెసిడెంట్– టెమ్రీస్ కౌన్సెలర్ – అబ్దుల్ రజాక్ ఉపాధ్యక్షుడు, మహ్మద్ ఫసియుద్దీన్– జామా మసీదు గోదావరిఖని అధ్యక్షుడు, షరియత్ పంచాయతీ చైర్మన్ – వైస్ చైర్మన్ – ముస్తఫా – మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు జువైరియ కౌసర్, సబీరా నాజ్ ప్రెసిడెంట్, జెలి తంజీమైన్ – అనుబంధ సంస్థలు– గల్స్ టెమ్రీస్ కౌన్సలర్ – ఐషా సిద్దిక్వా జి.ఐ.ఓ–సాజిదా, ఎస్.ఐ.ఓ– ఫాజిల్, డాక్టర్స్ అసోసియేషన్, దేర్ – ఫాతిర్, ఐవైఎం– మజారుద్దీన్–ఆదర్శ యువత ఉద్యమాలు,ఎం.పి.జె – మసూద్ – శాంతి న్యాయం కోసం ఉద్యమం, ఖమ్మద్దీన్ – ఇదారా అదబ్ ఇ ఇస్లామీ, ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో, మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవికి తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపిటీసీలు, సర్పంచులు, మండల మరియు గ్రామ స్థాయి ప్రముఖ నాయకులు, అనేక మంది కార్యకర్తలు భారీగా హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణం లో జరిగింది. నాయకులు మాట్లాడుతూ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని నమ్మకం వ్యక్తం చేశారు.

# బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ లక్ష్యం

**టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్**

రామాయంపేట(శుభోదయం న్యూస్):



సామాజిక న్యాయమే కాంగ్రెస్ లక్ష్యం వరెంతో వారికంత న్యాయం' అనే సిద్ధాంతానికి కట్టుబడిన కాంగ్రెస్ జనాభా పరంగా 85 శాతానికిపైగా ఉన్న బడుగు బలహీన,మైనార్టీ వర్గాలకు సామాజిక న్యాయం అందించాలని కంకణం కట్టుకుందని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్ అన్నారు.పార్టీ అధినేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను విజయవంతంగా పూర్తి చేయడమే కాకుండా లెక్కల ఆధారంగా సామాజిక న్యాయం జరగాలనే సదుద్దేశంతో విద్య,ఉపాధి,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిందన్నారు.రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి చట్ట బద్ధత కోసం రాష్ట్రపతికి పంపగా అక్కడ పెండింగ్ లో ఉందన్నారు.రాష్ట్రపతి ఆమోదం ఆలస్యం అవుతుండ డంతో ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే అది గవర్నర్ నుంచి రాష్ట్రపతి వద్దకు వెళ్లి మళ్లీ పెండింగ్లో పడిందన్నారు. అయితే న్యాయస్థానం ఆదేశాల మేరకు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలను త్వరగా నిర్వహించాల్సిన పరిస్థితుల దృష్ట్యా బీసీలకు అన్యాయం జరగకూడదనే దృఢ నిశ్చయంతో రేవంత్ రెడ్డి సర్కార్ బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జీవో విడుదల చేయడంతో బడుగు బలహీన వర్గాలకు జెడ్పీటీసీ, ఎంపీటీసీ,సర్పంచ్ లుగా ఎంపిక చేసే సువర్ణ అవకాశం కల్పిస్తుందన్నారు.

# సహృదయంతో గుడికి షెడ్డును నిర్మించిన నలివెల రవీందర్

తెలంగాణ స్టేట్, బ్యూరో రామారావు(శుభోదయం న్యూస్):



గ్రేటర్ వరంగల్ 37వ, డివిజన్ కిలా వరంగల్ ప్రాంతవాసులు నలివేల రవీందర్ తను గొప్ప మనసుతో సొంత గ్రామమైన తూర్పు కోటలో పోచమ్మ టెంపుల్, హనుమాన్ టెంపుల్, అదేవిధంగా మైసమ్మ టెంపుల్,కు తన కూతురు జ్ఞాపకార్థం శ్రీ" శేషులు సహజ తండ్రి శ్రీ" శేషులు నలివెల హనుమంతు గార్ల జ్ఞాపకార్థంతో తన సొంత ఖర్చులతో టెంపుల్ కు వచ్చే భక్తులకి వర్షాలకు ఎండలకు ఇబ్బంది పడుతున్న తరుణంలో దర్శనం అనంతరం విశ్రాంతి తీసుకోవడానికి టెంపుల్ ప్రాంగణంలో షెడ్లను నిర్మించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డివిజన్ ప్రెసిడెంట్ బోయిని దూడయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెడద వీరన్న, ఏసి రెడ్డి రమేష్, సంపత్, బంగారు శ్రీనివాస్, శిరబోయిన ఎల్లయ్య, గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మీరు చేసిన సేవకు ఆ దేవుడు ఎల్లప్పుడూ మీకు కుటుంబానికి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.??

## సంగారెడ్డి రూరల్ ఎస్సైగా మధుసూదన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి అనిల్(శుభోదయం న్యూస్):




సంగారెడ్డి రూరల్ ఎస్సైగా మధుసూదన్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై రవీందర్ సస్పెండ్ కావడంతో, ఆయన స్థానంలో మధుసూదన్ రెడ్డి, బాధ్యతలు చేపట్టారు. మండలంలో శాంతి భద్రతకు పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని నూతన ఎస్సై ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు సాధారణంగా ఆహ్వానం పలికారు.

## నేరాల నియంత్రణలో భాగంగా విస్తృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహించిన రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



జోగులాంబ గద్వాల జిల్లా నేరాల నియంత్రణలో భాగంగా గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు గద్వాల రూల్ ఎస్.ఐ సిహెచ్. శ్రీకాంత్ మరియు వారి సిబ్బంది. జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం అనంతపురం టు వీరాపురం దగ్గర నేరాల నియంత్రణలో భాగంగా వాహనాలు ను విస్తృతంగా తనిఖీలు చేస్తూ గూడ్స్ వెహికల్ లో ఎక్కువ ప్యాసింజర్ ఉండడం వల్ల అట్టి వాహనాలకు ఫైన్ విధించి డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది అని రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నామని ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. వాహనాల తనిఖీలలో భాగంగా రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తో పాటు వారి సిబ్బంది ఉన్నారు.

## ప్రియాంక మృతికి కారకురైన వారిని వదిలేది లేదు ఎమ్మెల్యే

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



మల్దకల్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ప్రియాంక మృతికి కారకులైన వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మల్దకల్లో మృతదేహంతో ప్రియాంక కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన అక్కడికి చేరుకొని తల్లిదండ్రులను ఓదార్చారు. ప్రియాంక మృతిపై పూర్తిస్థాయి పోలీసులతో విచారణ చేస్తామన్నారు.

## ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరగబోయే జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు బొల్లారం సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థి ఎంపిక

తెలంగాణ స్టేట్ బ్యూర, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):




అక్టోబర్ 14: జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థి లాస్య శ్రీ ఎంపికవడం సంతోషకరమని కోచ్ దేవపుజ మమత అన్నారు. బొల్లారం సెయింట్ ఆన్స్ పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న లాస్య శ్రీ మారేడ్పల్లి జోన్ స్థాయిలో విజేతగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికోవడం పట్ల కోచ్ హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 16న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో జరగబోయే పోటీలకు లాస్య శ్రీ ఎంపికవడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయికి కూడా ఎంపిక అవుతుందని ప్రిన్సిపల్ సిస్టర్ అన్నపూర్ణ, కోచ్ దైవ పూజ మమత ఆశాభావం వ్యక్తం చేశారు.

